# మా అమ్మ చదువు

ఒకరోజు మధ్యాహ్నం మా అమ్మ మా నాన్నగారితో అంది. ''ఏమండీ ఈ సంవత్సరం నేను కూడా మెట్రిక్యులేషన్ పరీక్షకు చదువుతాను''

''ఎందుకు'' అని అడిగారు మా నాన్నగారు.

"ఎందుకేమిటి? నా ఫ్రెండ్సు అందరూ ఇంగ్లీషు వచ్చినవాళ్ళే. నాకే రాదు. రామ్మూర్తిగారిభార్య కూడా ఇప్పుడు నేర్చుకుంటున్నాది, ఏ. బి. సి. డీ. లు.''

''నీకుమాత్రం రాదా? నీవు వాళ్ళలాగ పరీక్షకు కట్టకపోయినా నీకు ఇంగ్లీషు రాదని ఎవరూ అనుకోరు. ఎంత చదువుకోకుంటేమటుకు నీ తెలివి తేటలు వాళ్ళకు వస్తాయా? అసలు కొత్తవాళ్ళు నిన్నుచూసి నీకు ఇంగ్లీషువచ్చుననుకొని ఇంగ్లీషులోనే మాట్లాడతారు'' అని మా నాన్నగారు అమ్మను పొగిడారు.

''మీ ఎగతాళికేం లెండి. ఎప్పుడూ ఇంతే. నేను చదువుకోటం మీకు ఇష్టం వుంటేకదూ? అందుకే ఇలా అంటారు.''

''సరే చదువుకో. నీవు చదువుకుంటానంటే నాకెంతకంటె ఏంకావాలి''

## ఆనూరాధ

''ఇప్పటికి ఎన్నిసార్లు అన్లేదు 'సరే. సరే.' అని; పుస్తకాలు తెచ్చిఇస్తేకదూ?''

''నీవు నిజంగా చదువుకుంటానంటే పుస్తకాలు కొనటం ఎంతసేపు? కాని నీకు పుస్తకం చేతిలోకి రాగానే కళ్ళ మీదికి నిద్రవస్తుంది!''

"ఇకనుంచి ఎంత పట్టుదలగా చదువుతానో చూడండి"

"అయితే రేపు బజారుకు వెళ్ళి పుస్తకాలు కొందాం వస్తావా?"

"ఓ" అని హుషారుగా జవాబిచ్చింది మా అమ్మ.

రేపటివరకు కూడా ఆగకుండా సాయంత్రమే బజారుకు బయల్దేరింది మా అమ్మ "ఇప్పుడేనా! రేపు వెళ్దామనుకున్నాంగా" అని మా నాన్నగారు అన్నారు.

"ఆఁ. ఈరోజు వున్నంత ఉత్సాహం రేపుండదు. ఇప్పుడే వెళ్దాం" అని తనే ముందు నడిచింది. తమాషాచూద్దాం అన్నట్లు మా నాన్నగారు బయల్దేరారు.

ఇంటికి పుస్తకాలతో వచ్చేటప్పటికి నాకు చాల ఆశ్చర్యం, సంతోషం ఒక్కమారే కలిగాయి; మా అమ్మ కూడా చదువుకుంటుందికదా అని. అసలు మా అమ్మ బజారుకు వెళ్ళితే ఆవిడ మనస్సంతా బట్టలపైనే ఉంటుంది. అవి సూటు గుడ్డలైనా సరే, జాకెట్టు గుడ్డలైనా సరే. చీరలైతే ఇంక మా అమ్మ సంతోషం చెప్పనక్కరలేదు. అంతగా చేతిలో డబ్బు లేకపోతే ఆఖరికి ఒక పావుగజమైనా కొనుక్కొని రావాలి. అటువంటిది, ఆ రోజు పుస్తకాలు మాత్రమే కొనుక్కొని వచ్చింది. అవి ఆంధ్రా మెట్రిక్యులేషన్ ఎగ్జామినేషన్ పుస్తకాలు. అందుకని నేర్చుకోటం సులభం. అంతా తెలుగే-ఇంగ్లీషు ప్రోజు, పోయిట్రీ, నాన్‌డిటెయిల్డు మినహాయించి.

భోజనాల దగ్గర మా అమ్మ మెట్రిక్యులేషన్ టీచర్లను నిర్ణయించింది. మా నాన్నగారు ఇంగ్లీషు, లెక్కలు, చెప్పటానికి; నేను కాని మా చెల్లెలు సరస్వతి గాని హిందీ నేర్పటానికి; మా తమ్ముడు బాబు, మా రెండో చెల్లెలు లలిత వీళ్లు ప్రాక్టీసుకోసం ఇంగ్లీషులో మాట్లాడటానికి;


సకల దంత వ్యాధులకు
కోతిమార్కు
నల్లపండ్లపొడి

ప్రతిచోట దొరకును.
నోగి అండ్ కో
87 చైనాబజార్‌రోడ్, మద్రాసు-1
బెజవాడ స్టాకిస్టులు: గ్రేట్ ప్రమోటింగు కార్పరేషన్, పోస్టుబాక్సు నెం. 6 గాంధీనగరం.

తప్పులుపోతే మా నాన్నగారు చెప్పాలి.

కాని మాఅమ్మ నాలుగురోజుల వరకు పనితీరగానే సైన్సు పుస్తకం మాత్రం చదువుతూ కూర్చునేది. నాకు నవ్వాపుకోవాలన్నా ఆగ లేదు. "అమ్మకు సైన్సులో ఫస్టు మార్కు వస్తుందినాన్నా" అన్నాను, నవ్వుతూ.

"మనఅమ్మ ఇంజనీరు కాబోతుంది" అన్నది సరస్వతి. "కాదు లేడీ డక్టర్" అన్నాడు బాబు గర్వంగా.

లలిత కళ్లు తిప్పుతూ 'అమ్మ ఇవేమీ కాదు, నాన్నలాగ ప్రిన్సిపాల్ అవుతుంది' అన్నది.

"చూడండీ! ఈ కొంటెపిల్లలు నన్ను ఎలా ఎగతాళి చేస్తున్నారో? ఇందుకే నాకు చదవాలనిపించదు. వీళ్ళకు అసలు పెద్దవాళ్లంటే కొంచెమైనా భయ భక్తులు లేవు!'' అని అమ్మ నాన్నగారితో ఫిర్యాదు చేసింది.

"అమ్మను అలా అనటం తప్పు కదూ" అని తీర్పు చెప్పారు నవ్వుతూ, నాన్నగారు.

"అవును. తప్పు. చాలాతప్పు. వేరీసారీ మై డియర్ మదర్" అని గుండీలు తీశాడు బాబు.

"తప్పు తప్పు" అని లలిత చెంపలు వాయించుకొంది.

వాళ్లు చేసిన పనికి అంతా నవ్వారు.

మరునటిరోజు నాన్నగారు అమ్మతో అన్నారు.

"ఎప్పుడూ సైన్సుమాత్రం చదువుతూ కూర్చుంటే మిగతా సబ్జెక్టు ఎప్పుడు చదువుతావు?"

"ఒకటయింతర్వాత ఇంకొకటి!!



"మన అమ్మ ఇంజనీరు కాబోతుంది" అన్నది సరస్వతి. "కాదు లేడీడక్టర్" అన్నాడు బాబు గర్వంగా.

## ★ మా అమ్మ చదువు ★

ఈ పుస్తకం చదవాలి, అని ఒక "అలా కాదు. ఇన్ని నిమిషాలు టైంటేబిల్ తయారుచేసుకుని గడియారం దగ్గ రుంచుకొని రెండు గంటలు చదివితేచాలు."

"అలా అయితే భోజనాలు కాగానే ఇంగ్లీషుపాఠం చెప్పండి."

"నీవు నిద్ర పోవద్దూ"

"ఈరోజునుంచి నిద్రకు స్వస్తి."

భోజనాలైనతర్వాత నాన్నగారు ఇంగ్లీషు కథల పుస్తకం చిన్నది తీసుకుని వచ్చారు. మా అమ్మకు ఇంగ్లీషు, హిందీ కొంచెం కొంచెం వచ్చును. కాని ఉచ్చారణ సరిగా రాదు. అర్థం సరిగా తెలియదు. అమ్మ చదవటం మొదలెట్టింది. అది భారతంలోని కథ. "వన్స్ అపాన్ ఎ టైం దేర్ వాజ్ ఎ కింగ్ కాల్డ్ ధృతరాష్ట్రి"

"భలేగా చదివావ్. దొరసాని మాట్లాడినట్లు వుంది. సరే. అర్థం చెప్పు"

"ఒకానొకప్పుడు ధృతరాష్ట్రి అని ఒక రాజుండేవాడు"

"భలే. భేషుగ్గా చెప్పావు. నీకు ఇంగ్లీషు రాదని నువ్వే అనుకుంటావు. నీ స్నేహితురాం డ్రెవరైనా ఇంత బాగా చదవగలరా? ఊ. తర్వాత చదువు."

మాఅమ్మ ఉబ్బి తబ్బిబ్బైంది. ఇంకా హుషారుగా చదవటం మొదలెట్టింది. "హి వాజ్ ది అంకీల్ ఆఫ్ పాండవాస్."

"అంకీల్ కాదు. అంకెల్ అనాలి"

"ఆఁ. ఏమిటీ? అంకులా?"

'అంకులు కాదు పెంకులు కాదు. అంకెల్ అనాలి!"

"సరేలెండి. ఇప్పుడు నాకు నిద్ర వస్తున్నది. మీా పీరియడ్ అయిపోయింది. ఇక చాలు.

"ఇంకొంచెంసేపు చదువు. ఇలా


మీ గుజరాతి తలకొప్పుయొక్క



ఆకర్షతను పూర్తిచేయుటకు
చిరకాలము నిలబడు సువాసనతోగూడుకొన్న
కేలిఫోర్నియన్ పాపి
రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు తలనూనెను వాడండి

★ ఉచితముగా దొరకును!

ఈ తలకొప్పునుగురించి సవిస్తరముగా దెలుపు 4వ నంబరు కరపత్రమునకు (మీ భాషను దెలియజేయుచు) అడ్వర్టైజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, పోస్టు బాక్సు 822, బొంబాయి 1కి వ్రాయండి. ఇతర తలకొప్పులనుగురించి దెలుపు కరపత్రములకు ఇకముందువచ్చు ప్రకటనలను చూడండి.

మరియొక దివ్యమైన ఇరాస్మిక్ సరకు



ఇరాస్మిక్ కంపెని లిమిటెడ్, లండన్ వారి తరఫున ఇండియాలో తయారుచేయబడినది.
CPH. 12-X30 TL

అయితే పరీక్షకు కట్టినట్లే.''

''ఆఁ. పరీక్షకు వెళ్ళకపోతే పీడాపోయింది. నేనిక చదవనంటే చదవను" అని హాయిగా గుబ్బు పెట్టి నిద్రపోయింది మాఅమ్మ.

ఆతర్వాత ఇంకొకరోజు తప్పులున్నా అర్థం తెలియకపోయినా హిందీపాఠం చెప్పమని నన్ను అడిగింది. తప్పులువుంటే చెప్పగలను కాని అర్థం నాకూ్కడా సరిగ్గా తెలియదు"అన్నాను. "సరే, నీకు తెల్సినంతవరకే చెప్పు" అంది. హిందీపుస్తకం తెచ్చి అందులో ఒక పద్యం రాగంతో చదవటం మొదలెట్టింది.

'చహా నహీం ప్రేమీ మాలా మేంబిందాయాలీకోలల చాపూం'

'మళ్ళీ ఇంకొకసారి చదువు'

'చహానహీం'

'చహా నహీం కాదు చాహా నహీఁ'

'సరే. చాహానీహీఁ ప్రేమీ మాలా మేం'

'మేంకాదు మే అనాలి.'

'సరే చాహాపహీఁ ప్రేమీ మాలామే బింధా మారీకో అల చాపూఁ.

"మారీకో .లలచాపూంకాదు. ప్యారీకోలలచాపూఁఅనాలి. అసలు నువ్వు రాగంతో పాడకు. మామూలుగా చదువు."

"ఇది పద్యంకదూ, అందుకని రాగంతో చదవాలి!"

"బాగా వచ్చినతర్వాత రాగంతో పాడాలమ్మా"

"ఇప్పటినుంచీ రాగం ప్రాక్టీసు చెయ్యాలి"

"ఇలాచేస్తే నావల్లకాదు నీకు నేర్పటం. ఇంకొక మాష్టరుచేత చెప్పించుకో."

"నేనంత అల్లరి చేస్తున్నానా? కొంటెపిల్లా?" అని నవ్వుతూఅంది.

(43-వ పేజీ చూడండి)




యానము

చిత్రకారుడు: ఎస్. వెంకటేశ్వరరావు, (గుడ్లవల్లేరు)

"గృహస్థాశ్రమములోని సౌఖ్యం ఎలా వుంటుందో చూడాలని వుంది" అని ఒక బ్రహ్మచారి అన్నాడు.

అది విన్న ఒక గృహస్థు "నాయనా! నీకేకాదు. నాకూ వుంది, అదెలా వుంటుందో చూడాలని" అని నిట్టూర్పు విడిచాడు.

—సి. బి. జగన్నాధరావు-కాకినాడ.

(42-వ పేజీ తరువాయి)

ఇస్తున్నా.—కాని నిజం మాత్రం చెప్పు."

ఇంకా భయంతో కంపిస్తూ, "సార్వభౌముని తలైనా జుగుప్సాకరమైనదే" అన్నాడు యశుడు.

అశోకుడు చిరునవ్వు నవ్వుతూ "ఊరికే ఇస్తామన్నా ఎవ్వరూ తీసికోని తలని ఒకరి పాదాలదగ్గర వంచడం చేత మహాపుణ్యం వస్తూంటే స్నేహితుడా, ఎందుకు సంకోచిస్తావ్. పతిత ప్రపంచాన్ని ఉద్ధరించడానికి జన్మించిన బౌద్ధభిక్షు కులమెంచనిమంచిని నీవు వాళ్ళపుట్టు పూర్వోత్తరాలనీ, జాతినీ ఎందుకు త్రవ్వుతావ్? ఉన్నత కులజుడవనే భ్రమలో కొట్టుకుంటూన్న నీవు అదే గర్వంతో నన్ను కూడా ఆ అంధకూపంలోనికి లాగటానికి ఎందుకు ప్రయత్నిస్తావ్. జాతి మత విచక్షతని నీతితో ముడిపెట్టడం అర్థంలేని మాట. మంచి అనేది మనుష్యుని హృదయంలో ప్రవేశించే ముందు నీ జాతి ఏది అని ప్రశ్నించే ప్రవేశిస్తుందా? మిత్రుడా ఉన్నతపదవి నలంకరించిన ఒక మంత్రిఅంతటివానికి, నా పేరిట చక్రవర్తిని ధర్మపథాన్నించి చ్యుతుణ్ణి గావించడం భావ్యం కాదు. కనుక మిత్రుడా, ఇకనైనా నన్నా అంధకూపంలోనికి లాగకు" అన్నాడు.

ఈ సంఘటన యశునిలో విపరీతమైన మార్పు తెచ్చింది. అప్పటి నుంచీ యశుడు బౌద్ధభిక్షువు లెదురైనపుడు అంజలి ఘటించేవాడు - అవనత శిరస్కుడై. ★

# మా అమ్మ చదువు

(39-వ పేజీ తరువాయి)

ఆరోజు సాయంత్రం "పిల్లలూ నాపుస్తకాలు మాసిపోతున్నాయి. ఎవరైనా అట్టలు వేసిపెట్టండి" అని చెప్పింది.

"సరే. వేస్తానమ్మా" అని సరస్వతి జవాబిచ్చింది. రాత్రి అన్ని పుస్తకాలకి అట్టలువేసి వాటిపైన మాఅమ్మపేరు వ్రాసింది. బాబువచ్చి ఆపేరుక్రింద 'యం. బి. బి. యస్' అని వ్రాశాడు. లలితవచ్చి "మిసెస్ నాన్న, కాలేజి ప్రిన్సిపాల్" అని వ్రాసింది.

పుస్తకాలకుఅట్టలువేసినతర్వాత మాఅమ్మ ఇంతవరకు వాటిని మళ్ళీ చూడలేదు. "చదువుతావాఅమ్మా" అని అడిగితే, "ఆఁ. ఇప్పుడెక్కడ. నాకు చాలాపని వుంది. తొందరగా వంటచేసి,భోజనంచేసి, కొంచెంసేపు నిద్రపోయి, సాయంత్రం బజారుకు వెళ్లి కూరలు తేవాలి" అనిగాని "గోపాలరావుగారింటికి వెళ్ళాలి" అనిగాని అంటుంది.

కొన్ని రోజు అయింతర్వాత "నువ్వింక చదువుకోవా అమ్మా?" అని అడిగాను.

"ఆఁ. చదువు చట్టుబండలుగానే వుంది. అసలు నాకు తీరికఎక్కడే!" అంది. ★




హక్స్లీస

వింటోజినో

మెంథాల్, వింటర్‌గ్రీన్, అండ్ యూకలిప్టాల్.

కీళ్ళనొప్పులు, నరుమునొప్పి, నుంటినొప్పి, వాతరోగము, నాడీ వ్యాధి, నరాల నొప్పులు, బొమ్మపడికము నుండి హక్స్లీస వింటోజినో వెంటనే ఉపశమనము యిచ్చును.

హక్స్లీస్ వారి యితర ప్రఖ్యాత ఔషధములు.

హక్స్లీస్ నర్వ్-విగర్ (పార్మేట్సు విటమినులతో) గ్లో యిడ్సు, కోలచిపాల్. క్యాప్సూల్సు, బీజల్-అల్.

పెద్ద కెమిస్టుల వద్ద, స్టోరులలో యిప్పుడు హక్స్లీస్ వారి మందులు, కొత్త సాకులు లభింపగలవు.

HUXLEY & CO., (INDIA) 25, DALAL ST., BOMBAY.

మద్రాసు రాష్ట్రమునకు డిస్ట్రిబ్యూటర్లు: బిడిల్ సాయర్ & కంపెని (ఇండియా) లిమిటెడ్, 13-బి, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు-1